

## బూదవ్వ మరణం చాలా బాధాకరం

* **మాజీ ఎంపీటీసి కంకణాల నర్సింహులు**

**తోగుట. ఏప్రిల్ 20 (సమయం న్యూస్) :** తోగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన దుర్గునోళ్ల బుధవ్వ చాలా రోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధ పడుతూ మరణించడం చాలా బాధాకరం. బాధిత కుటంబానికి 2500 ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటానని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో వడ్డె స్వామి, ఈదుగొల్ల బాలనర్స్, ఈదిగోల్ల మల్లేశం, ఖాజీపురం నాగరాజు తదితరులు ఉన్నారు.



## సాయి ప్రణీత్ అకాల మరణం బాధాకరం

**తొగుట, ఏప్రిల్ 20 ( సమయం న్యూస్):** విద్యుత్ ప్రమాదం మూలంగా మండలంలోని తుక్కాపూర్ కు చెందిన సాయి ప్రణీత్ అకాల మరణం కలిచి వేసిందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి లు విచారం వ్యక్తం చేశారు. తుక్కాపూర్ లో చిక్కుడు స్వామిని పరామర్శించారు. పండుగ లో పాల్గొనడానికి వొచ్చిన చిక్కుడు స్వామి కుమారుడు సాయి ప్రణీత్ విధ్యుత్ ప్రమాదంలో లైటింగ్ ఏర్పాట్లు లో బాగంగా వేసిన విద్యుత్ స్తంభ ప్రమాద వశాత్తు తగిలి మరణించడం చాలా బాధాకరమన్నారు..పరామర్శించిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చెరుకు లక్ష్మారెడ్డి, నాయకులు సుతారి రాములు, బోయిని బాలరాజు, చిక్కుడు రాజు, ఎంగలి లక్ష్మణ్, మల్లేశం తదితరులు ఉన్నారు.



## కంగ్టిలో ఘనంగా జరిగిన ఈస్టర్ పండగ

**కంగ్టి, 20ఏప్రిల్ (సమయం న్యూస్) :** కంగ్టి మండల కేంద్రంలోని క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈస్టర్ పండగ ఏసుక్రీస్తు మరణంపై సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించుకుంటారు. ఇది క్రైస్తవ సోదరులకు ఎంతో ముఖ్యమైనది. ఇది యేసు పునరుత్థానాన్ని సూచిస్తుంది. అలాగే లెంట్ సీజన్ ముగింపును కూడా చెబుతుంది. శుక్రవారం రోజు సిలువపై లోక పాపపరిహారం కొరకు ప్రాణాలు వదిలిన యేసు.ఈస్టర్ పండుగ రోజు తిరిగి ప్రాణం పోసుకొని ప్రజల మధ్యకు వచ్చినరోజు అందుకే ఈ పండుగ క్రైస్తవులు ఆనందంగా నిర్వహించుకుంటారు. మరణమే జీవితానికి అంతం కాదని ఏసుక్రీస్తు జీవితం చెబుతుంది. ఈస్టర్ రోజున క్రైస్తవులు చర్చిలలో ప్రార్ధనలు కుటుంబం, స్నేహితులతో వేడుకలు నిర్వహించుకున్నారు.ఇది ప్రేమ,దయను చాటిచెప్పే పండగ.

## వరంగల్ సభ విజయవంతం కావాలని ఏడుపాయల దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**అంబర్ పేట,ఏప్రిల్, 20 (సమయం న్యూస్):** వరంగల్ లో ఈనెల 27న కెసిఆర్ గారి అధ్యక్షతన నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవాల మహా సభ కార్యక్రమం విజయవంతం కావాలని అంబర్ పేట్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్ధ ముదిరాజ్ ఏడుపాయల వన దుర్గ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భవాని మాస్ లీడర్, నరేంద్ర ముదిరాజ్, దశరథ్, సాయి, తరుణ్, కాశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 30న మహనీయుల జయంతి కరపత్రాల ఆవిష్కరణ, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**బోధన్ పట్టణం, ఏప్రిల్ 20, సమయం న్యూస్ :** బోధన్ పట్టణంలోని రైస్ మిల్ అసోసియేషన్ ప్రాంగణంలో ఆదివారం నాడు ఎస్సి ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ నీరడి ఈశ్వర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 30న బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించనున్న మహనీయుల డా. బీఆర్ అంబేద్కర్, జ్యోతి రావ్ పూలే, బాబు జగజీవన్ రామ్ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయేందుకు డివిజన్‌లోని అన్ని గ్రామాల ప్రజలు భారీగా పాల్గొనాలని కోరారు. ఈ




కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా డా. జె.బి. రాజు (దళిత సేన అధ్యక్షుడు), ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ (డిజెఏసీ చైర్మన్), ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ, గజ్జల అశోక్ కళాబృందం, నాగపూర్ నుండి అంజలీ భారతి, గౌతం భలే రావు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం 4:00 గంటలకు బోధన్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక చైతన్యం పెంపొందించే ప్రసంగాలు ఈ సందర్భంగా నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు నీరడి రవి, సింగడే పాండు, సలహాదారులు కొండ్రా వెంకటి, వాగమరే సూర్యకాంత్, కోశాధికారి మధాస్తు శ్రవణ్ కుమార్, మండల నాయకులు దాసరి శ్యామ్, కారం స్వామి, రాహుల్, భీమ్ రావు, ఇందూర్ సాయిలు, గౌతం కుమార్, చరణ్, సాగర్, సురేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలు అభినందనీయం

* **సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

గుమ్మడిదల,ఏప్రిల్ 20,సమయం న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని, ఇటువంటి కేంద్రాలు ప్రజలకు మరింత సౌలభ్యం కలిగిస్తాయని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వర్తక సంఘం భవనం నందు ప్రొప్రైటర్ విక్రమ్ సమక్షంలో ఏర్పాటు చేసిన 'శ్రీ అయ్యప్ప కమ్యూనికేషన్ డిజిటల్ సేవా సెంటర్'ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి గ్రామానికి డిజిటల్ కనెక్టివిటీ అవ సరం అని అన్నారు. యువత ఐటీ



రంగంలోకి అడుగుపెట్టి అభివృద్ధి చెందేందుకు ఇలాంటి సేవా కేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయి అన్నారు. యువత ఇలా స్వయం ఉపాధి మార్గంలో ముందుకు రావడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కుమార్ గౌడ్,సదానందరెడ్డి,మోహన్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ,చంద్రారెడ్డి,కె.బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,జయపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, డిజిటల్ సేవా నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజను కోనుగోలు చేస్తాం!!

* **పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి**

శివంపేట ఏప్రిల్ 19 (సమయం న్యూస్) : శివంపేట్ మండలంలోని కొంతాన్ పల్లి, ఉసిరిక పల్లి, పెద్ద గొట్టిముక్కుల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రైతులు వండించిన ప్రతి గింజను సన్న రకం వడ్లను బోనస్ తో కనుగోలు చేస్తామని చెప్పారు. దళాలను



నమ్మి మోసపోవద్దని రైతులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బల్వంత్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వీరేశం, ఆకులశ్రీనివాస్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు, సిలువేరి వీరేశం, సురేందర్ రెడ్డి మోహన్ రెడ్డి, సత్తా గౌడ్, హనుమంత్ రెడ్డి, ప్రవీణ్ ముదిరాజ్, శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, గ్రామాల రైతులు, మరియు సీవీర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 లో నీ శారోన్ చర్చ్ లో నిర్వహించిన ఈస్టర్ సెలబ్రేషన్స్ లో పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారు మరియు ఎమ్మెల్యే దానం నాగేందర్ గారు.

## భూ భారతి చట్టం వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు

* **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
* **తిప్పర్తి, నల్గొండ మండలంలో భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**నల్గొండ ఏప్రిల్20 (సమయం న్యూస్) :** భూ భారతిపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా ఆదివారం ఆమె నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దోమలపల్లి రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల చట్టం 2025) పై అవగాహన కల్పించారు. ధరణిలో ఎలాంటి సవరణలు చేసేందుకు అవకాశం ఉండేది కాదని,భూ భారతి లో రికార్డులను అప్ డేట్ చేసే అవకాశం ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదటే భూములు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం భూ భారతిలో ఉందని తెలిపారు. ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని ,మొఖా మీద ఉంటే పట్టా అమలవుతుందని, భూ భారతిలో భూములకు సంబంధించిన వివరాలన్నీ ఆన్లైన్లో నమోదు చేయబడతాయని, ఈ వివరాలన్నీ అన్ని శాఖలకు పంపించడం జరుగుతుందని ,ఎవరైనా ఈ వివరాలను చూసుకోవచ్చని, వీటిని సవరించే అధికారం ఆన్లైన్ లో ఉండదని, కేవలం సంబంధిత అధికారులకు మాత్రమే ఉంటుందని తెలిపారు .ఆధార్ లాగే భూములకు భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, రుణాలు కావాలంటే రైతు ఎలాంటి కాగితాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్లైన్లో ఉన్న భూముల వివరాలు ఆధారంగా రైతుకు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో లేని అప్పీల్ అవకాశం భూ భారతి లో ఉందని ఆమె వెల్లడించారు. మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా జరుగుతాయని, మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో చేయడం జరుగుతుందని, ఒకవేళ 30 రోజుల్లో కాకపోతే, 31 వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం


# చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన రామకృష్ణాపూర్ పోలీసులు

* దొంగతనం జరిగిన 24 గంటల్లోపే నిందితుడి అరెస్ట్
* బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 సమయం న్యూస్: జిల్లాలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు దొంగతనాల కేసులో దొంగతనం జరిగిన 24 గంటల లోపే నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేసు పూర్వాపరాలు వివరించారు. ఆదివారం తెల్లవారుజామున రామ కృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల హనుమాన్ నగర్ లో కిటికీ పక్కన మొబైల్ ఫోన్ పెట్టీ పడుకున్న బుర్ర రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి మొబైల్ ఫోన్ ను, అదేవిధంగా ఆ ఇంటి ఎదురుగా ఉన్న మరొక ఇంట్లో కిటికీ పక్కన నిద్రిస్తున్న ఇరుముల్ల శరణ్య అనే మహిళ మెడలో ఉన్న మూడు తులల పుస్తెల తాడుని గుర్తు తెలియని దొంగ ముందటి డోర్ కి బయట నుండి గడియ పెట్టి, కిటికీ దగ్గర నుండి చేయి పెట్టి మహిళ మెడలో ఉన్న పుస్తెల తాడుని లాక్కుని అక్కడి నుండి ద్విచక్రవాహనంపై పారిపోయాడు. ఈ సంఘటన పై సమాచారం అందుకున్న పోలీసులు రెండు కేసులు నమోదు చేసి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్, డిఐజి, మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ ఐపీఎస్ ల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో సిసిఎస్ పోలీసుల సహకారం తో బృందాలుగా ఏర్పడి, సీసీ కెమెరాలు పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుని ఆచూకీ కోసం వెతకగా, పోలీసులకు ఉన్న సమాచారం మేరకు ఈ చైన్ స్నాచింగ్ చేసిన దొంగ గోదావరిఖని, కాకతీయ కాలనీకి చెందిన గుంజ ఇమాన్యుల్ గా తేలింది. వెంటనే పోలీస్ బృందాలు ముఖ్యమైన ప్రదేశాలలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి చౌరస్తా వద్ద ఎఫ్జడ్ఎస్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నిందితుడిని గుర్తించి, బైక్ తో సహా అతన్ని పట్టుకొని, తనిఖీ చేయగా, అతని జేబులో సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడు, మొబైల్ ఫోన్ లభించాయి. గోదావరిఖని పట్టణం కాకతీయ కాలనీకి చెందిన నేరస్తుడు గుంజ ఇమాన్యుల్ జల్సాలకు అలవాటు పడి, దొంగగా మారాడని, ఇతనిపై గతంలో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో సైతం దొంగతనం కేసు నమోదయ్యిందని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, వెంటనే ఈ సంఘటన పై పోలీసులు స్పందించి, సిసిఎస్ పోలీసుల సహకారంతో 24 గంటలు గడవకముందే దొంగను పెట్టు కున్నారన్నారు. ఈ రెండు కేసులను చేదించడంలో ప్రముఖ పాత్ర వహిం చిన మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, క్రైమ్ టీం సిబ్బంది జంగు, రాకేష్, మహేష్, వెంకటేశ్, సిసిఎస్ సిబ్బంది శ్రీనివాస్, సతీష్‌లను ఆయన అభినందించి, వారికి రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ సుందర్ రావు, శ్రీనివాస్, సతీష్, కాసీపేట కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు టిఆర్ఎస్ మండల సమావేశం



**వెల్దుర్తి, ఏప్రిల్ 20. సమయం న్యూస్:** నేడు మండల కేంద్రమైన వెల్దుర్తి లోని బాలాజీ గార్డెన్స్ లో ఉదయం 11 గంటలకు బిఆర్ఎస్ మండల పార్టీ సమావేశం నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వంచభూపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునితా లక్ష్మారెడ్డి హాజరవుతారన్నారు. ముఖ్యంగా ఈ సమావేశం మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న చలో వరంగల్ టిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ నిర్వహిస్తున్నందున ఆ సభకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరిస్తున్నారు. అలాగే వరంగల్ సభను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయడానికి దిశా నిర్దేశం చేస్తారని ఆమె తెలిపారు. నేటి సమావేశానికి మండలంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




# పండ్ల పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

జిన్నారం, ఏప్రిల్ 20,సమయం న్యూస్ : పి ఎం శ్రీ కార్యక్రమం లో భాగంగా ఫీల్డ్ విజిట్ కు గాను జిన్నారం తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు సంగారెడ్డి లో గల ప్రొఫెసర్ కొండా లక్ష్మణ్ బాపూజీ పండ్ల పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పలు రకాల పండ్ల, పూల మొక్కలకు గురించి అక్కడి శాస్త్రవేత్తలు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధి పేరుతో నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూళ్లు

* పెండింగ్ వేతనాలను అడిగితే విధుల నుంచి తొలగింపు
* పట్టించుకోని సింగరేణి స్పందించని అధికారులు



**మందమర్రి, ఏప్రిల్ 20 సమయం న్యూస్:** సింగరేణిలో అసోసియేషన్, సొసైటీల పేరుతో టెండర్లు పొందుతూ, ఉపాధి కల్పిస్తామంటూ నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేస్తూ, వారిని పనికి తీసుకొని 4,5, నెలలు పనులు చేయించుకొని, చివరికి వేతనం ఇచ్చే విషయంలో ఇబ్బందులకు గురిచేస్తూ, పనుల నుండి తొలగిస్తూ నిరుద్యోగులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి ఏరియాలోని శాంతిఖని గనిలో హౌస్ కీపింగ్ టెండర్ లో కాంట్రాక్టు కార్మికునిగా పనిచేస్తున్న, భూ నిర్వాసితుడైన మడిపెల్లి సత్యనారాయణ గత మూడు నెలల పెండింగ్ వేతనం ఇవ్వాలని అడిగినందుకు, కాంట్రాక్టర్ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, అకారణంగా అతనిని విధుల నుండి తొలగించడం జరిగిందని, దీనిపై గత 20 రోజులుగా తనకు రావలసిన మూడు నెలల పెండింగ్ వేతనం ఇప్పించి, తనను విధుల్లోకి తీసుకునేలాగా చూడాలని అధికారులందరి చుట్టూ తిరుగుతున్న, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సొసైటీ, అసోసియేషన్ల రిజిస్ట్రేషన్ లో ఉన్న వ్యక్తులను కాకుండా, ఇతర బయట వ్యక్తులను విధుల్లోకి తీసుకొని, పనులు చేయిస్తుంటే అధికారులు మాత్రం ఇదేది పట్టించుకోకుండా, ఆ బిల్లులను ఎలా చెల్లిస్తున్నారని ప్రశ్నించారు. కార్మికులు చిన్నచిన్న తప్పులు చేస్తేనే చాలా తీవ్రంగా స్పందించి, శిక్షించే యాజమాన్యం, అధికారులు ఇంత నిర్లక్ష్యంగా పనిచేస్తున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ టెండర్ల పేరుతో కాంట్రాక్టర్ల బారిన పడి అనేక మంది నిరుద్యోగులు అప్పుల పాలవుతూ, మరోవైపు పనులు కోల్పోయి, రోడ్డున పడే దుస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. వెంటనే ఏరియా జిఎం, ఉన్నత అధికారులు స్పందించి, జరుగుతున్న తతంగంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, సింగరేణి సంస్థను, కాంట్రాక్టు కార్మికులను మోసం చేస్తున్న కాంట్రాక్టర్ల పైన కఠిన చర్యలు తీసుకొని, వారి టెండర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హౌస్ కీపింగ్ కాంట్రాక్టు కార్మికుడికి రావలసిన 3 నెలల పెండింగ్ వేతనాలను ఇప్పించి, తనను విధిలోకి తీసుకునేలాగా ఆ భూనిర్వాసితునికి తగిన న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన, పోరాటాలకు సైతం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.




# డంప్ యార్డ్ కు నిరసనగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

గుమ్మడిదల,ఏప్రిల్ 20,సమయం న్యూస్: గుమ్మడిదల మున్సిపాలిటీ లోని నల్లవల్లి,ప్యారానగర్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో 75 వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు సంఘీభావంతెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, రైతుల కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా, ప్రజాభిప్రాయం మేరకు డంప్ యార్డును పూర్తిగా రద్దుచేసి, ఈ ప్రాంత ప్రజలకు రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం పై తప్పుడు ప్రచారం

* పేద ముస్లింలకు న్యాయం చేయడానికే వక్ఫ్ సవరణ చట్టం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20సమయం న్యూస్:కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ను ప్రక్షాళన చేయాలనే ఉద్దేశ్యంతో వక్ఫ్ ఆస్తులు పేద ముస్లింలకు దక్కాలని వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకువస్తే దానిపై కాంగ్రెస్, ఎంఐఎం ఇతర ప్రతిపక్ష పార్టీలు తమ స్వలాభం కోసం బిల్లు పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బిజెపి నాయకులు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం పై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇన్ని రోజులు వక్ఫ్ ఆస్తుల పేరుతో కొన్ని సంపన్న ముస్లిం పెద్దలు అవినీతికి పాల్పడి, ఆస్తులను దోచుకున్నారని ఆరోపించారు. కానీ మోడీ ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులు ముస్లిం లోని పేదలకు, వెనుకబడిన ముస్లింలకు సైతం ఈ ఆస్తులు చెందాలనే ఉద్దేశ్యంతో ఈ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి, ఆమోదం పొందేందుకు కృషి చేశారని తెలిపారు. కానీ కొన్ని మతతత్వ పార్టీలు ముస్లిం మైనారిటీ ఓటు బ్యాంక్ కోసం వక్ఫ్ పై ముస్లిం ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించి, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలు ఎవరు వక్ఫ్ పై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, వక్ఫ్ ఆస్తులు అందరికీ అందుబాటులో ఉండేలా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పట్టి వెంకటకృష్ణ, కొయ్యల ఏమాజీ, గాజుల ముఖేష్ గౌడ్, తాజ్ ఖాన్, ఎనగందుల కృష్ణ మూర్తి, అమిరిశెట్టి రాజు, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, మాసు రజిని, అక్కల రమేష్, రాకేష్ రెన్వ, బూర్ల చిరంజీవి లు పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో
# సుధాలక్ష్మి కి ఘన సన్మానం




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20సమయం న్యూస్: జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న ఈ సుధాలక్ష్మి గ్రేడ్ 1 పదోన్నతి పొందిన సందర్భంగా ఆదివారం మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆమెను ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆమె ను శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను బహుకరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖలో పదోన్నతుల విషయంలో నెల కొన్న వివిధ సమస్యలను పరిష్కరించే దిశగా కేంద్ర సంఘానికి నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షుడు మోసిన్ అహ్మద్, టిఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్య క్షుడు గోపాల్, సంయుక్త కార్యదర్శి సునీత, సభ్యులు కే శ్రీనివాస్, సరిత, రమేష్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# గూడూరు గ్రామపంచాయతీకి ట్రాక్టర్ ట్రాలీ అందజేత

* శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు





**శివంపేట ఏప్రిల్ 19 (సమయం న్యూస్) :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామపంచాయతీలో చెత్త తొలగింపుకు అవసరమైన ట్రాక్టర్ ట్రాలీ లేకపోవడంతో ఆదివారం ఉదయం ట్రాక్టర్ ట్రాలీ అందజేయబడింది. మాజీ సర్పంచ్ స్వరాజలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ గ విజ్ఞప్తి మేరకు, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్ద గోని జిన్నారం శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు తమ సొంత నిధులతో ఈ ట్రాక్టర్ ట్రాలీని గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులను కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సేవలో ఇలా ముందుకు వచ్చే శివకుమార్ గౌడ్ పూర్తిగా నిలుస్తారని పలువురు అన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయండి

మందమర్రి, ఏప్రిల్ 20 సమయం న్యూస్: బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించూ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ కోరారు. మహాసభ విజయవంతానికి బిఆర్ఎస్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ముమ్మర ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని అందుగులపేట గ్రామంలో చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ విజయవంతం చేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభ వాల్ పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు చెన్నూరు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బడికెల సంపత్, మండల మాజీ వైస్ ఎంపీపీ లౌడం రాజ్ కుమార్, నాయకులు జె గౌతమ్, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మేకల పుష్పలత, నాయకులు చిప్పకుర్తి అఖిల్, శ్రీనివాస్, మహేష్, ప్రవీణ్, సాయి, పార్టీ యువజన, సోషల్ మీడియా, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతితో రైతుల సమస్యలన్నీ పరిష్కారం

* **దేశానికే భూభారతి రోల్ మోడల్**
* **చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**
* **పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం**





మందమర్రి, ఏప్రిల్ 20 సమయం న్యూస్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రోజున భూభారతి చట్టంతో రైతుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం పట్టణంలోని బి1 క్వార్టర్ లో రెండో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని 3వ వార్డు ఎస్సీ టెంపుల్ ఏరియా, 14 వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి క్యాంపు కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. మందమర్రి ప్రాంత అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. మందమర్రిలో బి1 మరో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సేవలను మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలు, మందమర్రి మండల రూరల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, స్థానికుల సమస్యలు త్వరతగతిన పరిష్కరించేందుకే కొత్త కార్యాలయం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి పోర్టల్ దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తోందని, భూ వివాదాలు తొలగి పూర్తిస్థాయిలో డిజిటల్ అవుతాయన్నారు. బీఆర్ఎస్ హయంలో ధరణి పోర్టల్ పేరుతో భూ దందా సాగిందని, పేదలకు ఇచ్చిన భూములను ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం కొల్లగొట్టి, వేల ఎకరాల భూములను కబ్జా చేసిందని ఆరోపించారు. త్వరలోనే ఫోరెన్సిక్ ఆడిట్ చేసి, ఆ భూములను బయటకు తీస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి చట్టం ధ్యేయమని, తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ లు సమస్యలు పరిష్కారిస్తారని, భూభారతి చట్టంతో భూముల వివరాలు డిజిటల్ అవడంతో పాటు భూ వివాదాలు, కేసులకు భూభారతి పోర్టల్ తో పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. కొత్తగా వస్తున్న భూ భారతి పోర్టల్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు 10 వేల రూపాయలు పెన్షన్ అందించేందుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నారని, దీంతో 84 వేల మంది రిటైర్డ్ కార్మికుల కు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు ...

* **రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**





**కంగ్టి, 20ఏప్రిల్ (సమయం న్యూస్) :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వమే ప్రతి గింజలు కొనుగోలు చేస్తుందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. కంగ్టి మండలం తడ్కల్ రైతు వేదికలో ఆదివారం మార్కుపేడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జహీరాబాద్ సురేష్ షేట్కార్ ఎంపీ, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, అనంతరం వారు మాట్లాడుతూ.....రైతులను రాజు చేయడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉదేశ్యమని అన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలు అండగా ఉంటామని అన్నారు. రైతులకు అవసరపడే వ్యవసాయ పనిముట్లులని సబ్సిడీ ద్వారా రైతులకు అందిస్తున్నామని అన్నారు. జొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర 3371 రుపాయలతో కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికే దక్కుతుందని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు మండల వ్యవసాయ అధికారులు, కంగ్టి మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మరియు తడ్కల్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నయ్య కుటుంబాన్ని ఆదుకోకపోతే చలో కలెక్టరేట్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20, సమయం న్యూస్:** ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆదివాసి కన్నయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే చలో కలెక్టరేట్ కు పిలుపునిస్తామని పలు సంఘాల నాయకులు తెలిపారు. ఆదివాసి కన్నయ్య ఆత్మహత్యపై తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టిఏజిఎస్) ఆధ్వర్యంలో ఎర్మ పున్నం అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కన్నయ్య మరణానికి గల అంశాలపై చర్చించి, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తదితర పలు అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. అదేవిధంగా ఏప్రిల్ 21, 22న జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంకె రవి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గోమాస ప్రకాష్, ఐద్వా జిల్లా కార్యదర్శి సామల ఉమారాణి, శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు దాసరి రాజేశ్వరి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

* **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 సమయం న్యూస్: రాష్ట్రంలో సంవత్సరం న్నర కాంగ్రెస్ పాలనలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆరోపించారు. జిల్లాలోని పార్టీ జిల్లా కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, నేడు వాటిని నెరవేర్చలేక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై దాడికి దిగుతుందని ఆరోపించారు. ప్రజలను పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రతిపక్ష పార్టీపై విమర్శలకే పరిమితమవుతున్నారని ఎద్దేవా చేశారు. రైతుల కోసం బీఆర్ఎస్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని రెండు లక్షల రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అర్థంలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. చెన్నూరు నియోజకవర్గంలో మైనింగ్, ఇసుక దందాలు శృతిమించాయని, వందలాది లారీల ఇసుక అక్రమంగా తరలిపోతుందని, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని విమర్శించారు. చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, అభివృద్ధి పనులు ఏవీ చేపట్టకుండా, మాటలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే, ప్రజలు సమయానుకూలంగా తగిన బుద్ధి చెబుతారన్నారు. జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు మంత్రి పదవి కోసం కొట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదనీ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ఆశాభావం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్ రావు, డాక్టర్ రాజా రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వివాహా వేడుకలో పాల్గొన్నా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్ పేట, ఏప్రిల్ 20, (సమయం న్యూస్) : తెలంగాణ వంజరి సంఘం ఉపాధ్యక్షులు మాస్టర్ శ్రీనివాస్ (నిజామాబాద్) గారి కూతురు వర్ష శ్రీ, సుమంత్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆయనతోపాటు తెలంగాణ వంజరి సంఘం అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కరిపే జగన్మోహన్, బొమ్మిలి శంకర్, ఆరే శంకర్, బోనేకర్ భూమయ్య, సాల్వేరు దేవిక, వంజరి నాగరాజు మరియు బంధువులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పట్టణంలో కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ప్రభుత్వ సలహా దారు మొహమ్మద్ షబ్బీర్ అలీ

**నిజామాబాద్ అర్బన్ ఏప్రిల్20( సమయం న్యూస్) :** నిజామాబాద్ పట్టణంలోనీ పులాంగ్ రోడ్ లో కురుమ సంఘ కమ్యూనిటీ హాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన సభ్యులందరినీ అభినందిస్తూ వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం తరపున తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు . ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారు తాహర్ బిన్ హంధాన్ గడుగు గంగాధర్ గారు. నుడా చైర్మన్ కేశవ వేణు నరాల రత్నాకర్. తదితర నాయకులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**: బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ పిలుపు**

బోధన్ పట్టణం, ఏప్రిల్ 20, సమయం న్యూస్ : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని బోధన్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమీర్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బోధన్ పట్టణంలోని అప్నా ఫంక్షన్ హాల్ లో పార్టీ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఇటీవల మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ మాతృమూర్తి మరణం పట్ల సంఘీభావం తెలుపుతూ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు కార్యకర్తలు 2 నిమిషాల మౌనం పాటించడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న ఈ రజతోత్సవ సభకు బోధన్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో



కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ అభ్యున్నతికి ప్రతి కార్యకర్త తోడుగా ఉండాలని, గతంలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల మధ్య విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. గత ఎన్నికల అనంతరం అనారోగ్యం కారణంగా ప్రజలకు దూరంగా ఉండాల్సి వచ్చిందని, కానీ తాను ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి ఉన్నానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కక్షపూరితంగా నాపై అసత్యపు అభియోగాలు మోపుతూ నా కుటుంబీకులైన ఆడవారిని పిల్లలని అని చూడకుండా పోలీసులతో భయభ్రాంతులకు గురి చేశారు. ఏదైనా ఉంటే రాజకీయపరంగా మనం మనం చూసుకోవాలి కానీ ఆడవారి పైన పిల్లల పైన తన ప్రతాపాన్ని చూపటం సిగ్గుచేటని పోలీసులు కూడా అన్ని ఆలోచించి చేయాలని అన్నారు. ఇటీవల తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, కొన్ని యూట్యూబ్ ఛానళ్లూ, పత్రికలూ, ఇతర పార్టీల నేతలూ తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కష్టం మిల్లింగ్ వ్యవహారంలో తనపై కుట్రపూరితంగా కేసులు పెట్టారని, ఇది రాజకీయ కక్షతో చేసిన చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను తమ పేరుతో ప్రారంభించడాన్ని తప్పుబట్టారు. ఇది ప్రజలను మోసం చేసే విధానమని విమర్శించారు. అంతేకాకుండా, ప్రజాప్రతినిధులు కక్షపూరిత రాజకీయాలను పక్కన పెట్టాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు సమస్యలతో సతమతమవుతూ తమ సమస్యలను తెలుపడానికి వద్దాం అంటే కార్యాలయం గానీ, అనుచరులు గాని లేదని ముందుగా కార్యాలయ ఏర్పాటు చేయమని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారితో నిత్యం ఉండే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గిరిధావర్ గంగారెడ్డి, శంకర్, మండల అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వారందరూ రజతోత్సవ సభ విజయానికి కట్టుబడి పనిచేయాలని నిర్ణయించారు.




## భూ భారతితో భూములకు భరోసా

- **కొడిమల్లి కొల్చారం మండలలోజరుగిన భూ భారతి అవగాహన సదస్సులలో కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ఏప్రిల్ 20 (సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రాలలో భూభారతి నూతన చట్టంపై రైతులకు ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ భూభారతి చట్టం గురించి క్షుణ్ణంగా వివరిస్తూ కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. భూభారతి చట్టం 2025పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో భూ సమస్యలకు వెసులుబాటు పొందు పరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి లో హక్కుల రికార్డ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ ఇతర జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

### డంపింగ్ యార్డ్ అగ్నిప్రమాదం వెనుక

# అసలు మర్మమేంటో తెలుసుకోవాలంటే పూర్తి దర్యాప్తు తప్పదు!

బోధన్ పట్టణం, ఏప్రిల్ 20, సమయం న్యూస్: ఏప్రిల్ 19, 2025, రాత్రి 2:30 గంటల సమయంలో బోధన్ డంపింగ్ యార్డ్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. ఇది ఒక సాధారణ అగ్నిప్రమాదం మాత్రమేనా? లేక కోట్లాది రూపాయల నిధుల దుర్వినియోగాన్ని దాచేందుకు రాచబండపై ముసుగు వేయాలనే కుట్రనా? అన్నదే ఇప్పుడు ప్రశ్నగా మారింది. ఇటీవల హైదరాబాద్ సిడిఎంఏ ఆఫీస్ నుండి బోధన్ మున్సిపాలిటీకి రూ.70 లక్షల నిధులు విడుదలయ్యాయి. ఈ నిధులు బయో మైనింగ్ ప్రాజెక్ట్ కోసం అనుమతించబడినవి. తగిన విధంగా చెత్తను వేరు చేసి పునర్వినియోగపరచాల్సిన ప్రక్రియకు ఇది వినియోగించాల్సి ఉంది. అయితే, వ్యవస్థల లోలకంగా, ఏఈ లేదా సీనియర్ ఇన్‌స్పెక్టర్ లేకుండానే బిల్లులు



కాంట్రాక్టర్ సూపర్వైజర్ సంతకాలపై ఆమోదించబడ్డాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. టెక్నికల్ పరిశీలనలో, డంపింగ్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిసిటీ మీటర్ వినియోగాన్ని పరిశీలిస్తే అసలు ఎంత చెత్తను ప్రాసెస్ చేశారు అన్నది స్పష్టమవుతుంది. ఏప్రిల్ 4న పౌరులు ఆర్.టి.ఐ దాఖలు చేసి — నిధుల రాక, వినియోగం, రిజిస్టర్లు, బిల్లింగ్ వివరాలపై ప్రశ్నలు వేశారు. చట్ట ప్రకారం 30 రోజుల్లో సమాధానం ఇవ్వాలి. కానీ ఆ సమయానికే ఏప్రిల్ 19న మంటలు అంటుకోవడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. కమిషనర్ స్పందనలో, ఔషధాల లేదా కెమికల్ బాటిళ్ల వలన గ్యాస్ ఉత్పత్తి కావడం వల్లే మంటల ఘటన జరిగి ఉండవచ్చని తెలిపారు. కానీ ప్రజల అభిప్రాయం ప్రకారం, మీటర్ రీడింగులు, యంత్రాల స్థితి, బిల్లుల కాపీలు పరిశీలిస్తే అసలు నిజం బయటపడుతుంది. బాధ్యులను శిక్షించకపోతే, ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం తగ్గిపోవడం తథ్యం. అంతేకాక ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ ప్రతిష్ట కూడా ప్రమాదంలో పడే అవకాశముంది.



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం నంచర్ల గేట్ వద్ద పల్లవి ఆడిటోరియం లో భూ భారతి అవగాహన సదస్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, పరిగి శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,తదితరులు

# వీర శైవ సమాజ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన 20 అఖండ శివనామ సప్త





బోధన్ పట్టణం, ఏప్రిల్ 20 సమయం న్యూస్ : బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివాలయంలో వీరశైవ సమాజ్ ఆధ్వర్యంలో 20వ అఖండ శివనామ సప్త ఆదివారం ప్రారంభమైంది. ఈ సప్త రాష్ట్ర సంత సద్గురు శివలింగ శివాచార్య దివ్య ఆశీస్సులతో సద్గురు శ్రీ 108 షరస్థల బ్రహ్మ సిద్ధ దయాళ్ శివాచార్య మహారాజ్, బెట్ మోగ్ర ఆధ్వర్యంలో పంచాచార్యుల కలశ పీఠ స్థాపన, సిద్ధి లింగప్ప స్వామి, సుంకిని, పూజా ప్రముఖ్ మల్లికార్జున స్వామి, మావుంది లచే జ్యోతి ప్రజ్వలన, కలశపూజ నిర్వహించారు. అనంతరం పరమ రహస్య గ్రంథ పారాయణం ప్రారంభించడం జరిగింది. ఈ సప్త ఈ నెల 27 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సద్గురు శ్రీ 108 ష.బ్ర సిద్ధ దయాల్ శివాచార్య మహారాజ్ మాట్లాడుతూ వీరశైవులు ప్రతి ఒక్కరూ గురులింగ జంగమ ధర్మాన్ని పాటించాలని, ప్రతినిత్యం శివ పంచాక్షరి మంత్రాన్ని జపించాలని, బస్మదారులై నిలవాలని తదితర విషయాలను తెలిపారు. ఇది కేవలం వీరశైవులు మాత్రమే కాదు ప్రజలందరూ భగవన్నామ స్మరణ పాటిస్తే ముక్తి మోక్షం లభిస్తుందని అన్నారు. నేటి దైనందిన జీవితంలో భగవాన్ నామస్మరణం చేయడం గగనమైందని ఇలాంటి సప్తహ కార్యక్రమాల వల్ల కనీసం ఈ వారం రోజులైనా భక్తులు ఒక చెంతకు చేరి ప్రతినిత్యం ఈ పారాయణము, భజనలు, కీర్తనలు వివిధ స్వామీజీల ప్రవచనాలను దైవ సన్నిధిలో వినడం ద్వారా కొంత జ్ఞానాన్ని ఆపాదించుకోవడం జరుగుతుందని దానివల్ల మనిషి తన మానసిక ఆందోళనల ఒత్తిడిని అధిగమించడం జరుగుతుందని, భావితరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలను, మన భరతభూమి పట్ల అవగాహన కల్పించిన వాళ్ళమవుతామని అన్నారు. కాబట్టి ఈ సప్త కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వీరశైవ సమాజ్ ప్రముఖ ప్రతినిధులు, నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య ఆశీర్వచన మహా ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది.




## నిజామాబాద్ లో రేపటి నుంచి రైతు మహోత్సవం

- **ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రులు తుమ్మల, ఉత్తమ్, జూపల్లి**
- **మూడు రోజుల పాటు కార్యక్రమాల నిర్వహణ**
- **వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాళ్ల ప్రదర్శన**
- **కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

**నిజామాబాద్, ఏప్రిల్ 20 (సమయం న్యూస్):** రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం నిర్వహించనున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే మహోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు , ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఉదయం 11.00 గంటలకు ప్రారంభిస్తారని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో రైతులు వారు పండించిన ఉత్పత్తులతో పాటు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులు సైతం ప్రదర్శనలో ఉంచనున్నారని, సుమారు 150 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖల శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు నూతన వ్యవసాయ పద్ధతులపై మూడు రోజుల పాటు వర్క్ షాపు నిర్వహించనున్నారని కలెక్టర్ తెలిపారు. పురస్కారాలు అందుకున్న అభ్యుదయ రైతులతో పాటు రైతు ఉత్పాదక సంస్థలు తమ అనుభవాలు పంచుకునేందుకు రైతు మహోత్సవం వేదికగా నిలవనుందని అన్నారు.

కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు బొడ్డు లావణ్య గంగాధర్ దంపతుల ఇంట్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శనివారం రాత్రి భోజనం చేసిన మంత్రి సీతక్క.

